RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 222 | జులై 31, 2025 | వెల : రూ.3-00



**పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

2లో..





# బాబోయ్ కల్తీ..!

- నగరంలో ఫుడ్ సేఫ్టీ..సున్నా
- ఇష్టారాజ్యంగా కొన్ని హోటళ్ల తీరు
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం
- పరిసరాల పరిశుభ్రతపై పట్టింపేది?
- తనిఖీల సంగతి మరిచిన ఆహార నియంత్రణ శాఖ అధికారులు?

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**

రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా పిలవబడే గ్రేటర్ వరంగల్ నగరంలో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నాయి. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యాలంతో చెలగాటమాడుతున్నాయి. 'వేద న్యూస్' తెలుగు దినపత్రిక ఫోకస్ టీమ్ క్షేత్రస్థాయి పరిశీలనలో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. కొన్ని దాబాలు, రెస్టారెంట్లు, రోడ్డు పక్కనే ఉండే హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో నిర్వాహకులు కనీస నిబంధనలు పాటించడం లేదు. నిబంధనలకు నీళ్లు వదిలేసి..తమ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. కాగా, వారు ఇలా చేయడానికి ఫుడ్ సేఫ్టీ వింగ్ తరఫున ప్రభుత్వ అధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు చేయకపోవడమే కారణమని పలువురు నగరవాసులు అభిప్రాయ పడుతున్నారు.

**- వంట గదుల్లో పరిశుభ్రత జాడేది?**

కొన్ని చోట్ల హోటళ్లలో జిడ్డుతో నల్లగా ఏర్పడిన వంట గది గోడలు, వంట పాత్రలు శుద్ధి లేని నీరు,పాడైపోయిన(మళ్లీ మళ్లీ మరిగించిన) వంట నూనె బహిరంగంగానే కనిపిస్తున్నాయి. పుట్టగొడుగుల్లా హోటళ్లు, రెస్టారెంట్లు వెలుస్తున్నాయి. వాటిపై ఫుడ్ సేఫ్టీ వింగ్ ఆఫీసర్లు కనీసంగా దృష్టి సారించకపోవడం పట్ల నగరవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కనే ఉండే హోటళ్లలో కొన్నింట్లో

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**


వరంగల్ డిస్ట్రిక్ట్ జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ జూనియర్స్ , కే డేట్ ,బాల, బాలికలకు జిల్లా స్థాయి జూడో పోటీలు నిర్వహించడం జరిగింది. వరంగల్ నగరంలోని కెమిస్ట్రీ భవన్లో నిర్వహించిన జూడో పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 323 మంది క్రీడాకారులు పాల్గొనగా పోటీలలో 40 మంది క్రీడాకారులను 80 మంది బాలికలను బరువు ప్రాతిపదికన క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి కి సెలెక్ట్ చేయడం జరిగింది. వచ్చే నెల 5,6, ఆరు తేదీలలో వరంగల్ జిల్లా కెమిస్ట్రీ భవన్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొనడం జరుగుతుందని. ఈ యొక్క కార్యక్రమం రాష్ట్రస్థాయి పోటీలు వరంగల్లో జరుగుతున్న సందర్భంగా గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావడంలో ముందుండాలని రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షుడు కైలాష్ యాదవ్ క్రీడాకారులకు తెలిపారు. రాష్ట్రస్థాయిలో గెలిచినవారు జాతీయస్థాయిలో రానున్న రోజుల్లో జూడో పోటీలకి వెళ్లడం జరుగుతుందని చెబుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల పట్ల పథకాలు రాష్ట్రస్థాయిలో తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల అనేక అవకాశాలు తీసుకొస్తుంది క్రీడల పట్ల విద్యార్థులు పథకాలను సాధించి బంగారు భవిష్యత్తు దశగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జూడో సభ్యులు కోచులు రెఫరీలు పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**



ఎల్లారెడ్డిపేట మండలంలో నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్వహిస్తున్న ఇసుక రవాణాపై రెవెన్యూ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించారు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో రెండు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఇసుక రవాణా చేయడానికి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, అధికారులు ఇచ్చిన గడువు సమయం దాటి కూడా ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తున్నాయి. ఇది గమనించిన ఆర్ఐ శ్రవణ్ కుమార్, వెంటనే స్పందించి పట్టుబడిన రెండు ట్రాక్టర్లను తహశిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై సంబంధిత డ్రైవర్ల వివరాలు సేకరించి, మరింత విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తరహా అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ శాఖ హెచ్చరించింది.



## పార్కింగ్ చేసిన బైక్ చోరీ

**వేద న్యూస్, గంభీరావుపేట:**

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన రాచర్ల వేణుకుమార్ బొప్పాపూర్‌లో పార్కింగ్ చేయగా చోరీ అయిన ఘటన బుధవారంజరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం వేణుకుమార్ తన ఎచ్ఎఫ్ డిలక్స్? బైక్‌ను బొప్పాపూర్‌లోని మార్కండేయ ఆలయం సమీపంలో పార్కింగ్ చేసి ఓ ఇంటికి వెళ్లాడు.గంట తర్వాత తిరిగి వచ్చి చూసే సరికి తన బైక్ కనిపించకుండా పోయిందని దీంతో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపాడు.

## జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ

**వేద న్యూస్, జమ్మికుంట:**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు రవీందర్, సంతోష్, భానుచందర్, యోహన్, రాజేంద్రప్రసాద్, సమ్మయ్య, విజయ్ కుమార్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**వేద న్యూస్, నేలకొండపల్లి :**

పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ూ% గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ ప్రభుత్వ తప్పిదాల వల్ల కోట్లాది పేదలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల మందిని కొత్తగా పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించి, మూడు నెలలకు ఒకేసారి ఇచ్చామని గుర్తుచేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అనిపించగా, ఇప్పటి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తోందని చెప్పారు. పది నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ జరిపినట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమంపై దృష్టి సారించామని, ఉచిత బస్సు ప్రయాణానికి 5 వేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, మూడు విడతల్లో పేద కుటుంబాలకు ఇళ్లు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. "ప్రతి అర్హుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. పేదల ఇంటి పెద్ద కొడుకులా నేను మీతో ఉంటాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



వేద న్యూస్

గురువారం జులై 31, 2025

# ఎవరు ఈ గోపాలుడు..!?

- లిస్ట్‌లో మూడు పేర్లు ఓ కార్యకర్తవేనట..?
- ఇద్దరు భార్యలతో పాటు కుమారుడి పేరు?
- డబుల్ బెడ్రూం ఇండ్ల జాబితాలో అనర్హులు..!?
- ఎమ్మెల్యే నాయినికి మంచి పేరు రాకుండా కుట్ర?



**వేద న్యూస్, హన్మకొండ బ్యూరో :**

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తన అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రజాపాలనలో ప్రజలకు న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. హనుమకొండ బాలసముద్రంలో నిర్మించిన 'డబుల్' ఇండ్ల పంపిణీపై దృష్టి పెట్టి ముందుకు సాగుతున్నారు. 2018లో హౌజెస్ నిర్మాణం పూర్తి చేసినా గత సర్కారు పంపిణీ పట్ల నిర్లక్ష్యం వహించింది. కాగా, ప్రస్తుత అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి.. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయాలని పట్టుదలతో ముందుకెళ్తుండగా, బీఆర్ఎస్ బస్తీ కమిటీ సభ్యులు అడుగడుగున అడ్డు తగులుతున్నట్టు కొందరు ఆరోపిస్తున్నారు.

**- ఎమ్మెల్యేపై బురద జల్లే ప్రయత్నం?**

కమిటీలోని ఓ వ్యక్తి తన బంధువులను అడ్డుపెట్టుకొని చక్రం తిప్పుతున్నాడని, ఎమ్మెల్యేకు ఇటీవల 135 పేర్లతో ఓ లిస్ట్‌ను అందజేసినట్టు తెలుస్తోంది. సదరు జాబితాలో ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా జోడించడంతో పాటు ఏనాడు గుడిసెలలో లేని, ప్రభుత్వం చేసిన ఏ సర్వేలలో లేని పేర్లను యాడ్ చేసినట్టు సమాచారం. దాదాపు 17 మంది నుంచి ఒక్కొక్కరి వద్ద రూ. 8 లక్షలకు అగ్రిమెంట్ రాసుకొని.. రూ. 5 లక్షలు ముందస్తుగా వసూలు చేసినట్టు వినికిడి. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే నాయిని ఆయా విభాగాల అధికారులతో సర్వే చేయిస్తుండటంతో అక్రమార్కుల గుండెల్లో గుబులు పుడుతున్నది. బస్తీ కమిటీలోని సభ్యులు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అనుచరులు కావడంతో వారు.. ప్రస్తుత ఎమ్మెల్యేపై బురద జల్లే ప్రయత్నంలో భాగంగానే ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు పెట్టినట్టు ప్రచారం సాగుతున్నది. ఓ కార్యకర్త ఇద్దరు భార్యల పేర్ల మీద, తన కుమారుడి పేరు మీద కూడా 'డబుల్' ఇండ్లు తీసుకునేందుకు లిస్టులో పేరు పెట్టుకున్నాడని బలంగా ప్రచారం జరుగుతోంది. సదరు కార్యకర్త అధికార కాంగ్రెస్ పార్టీలో ఇటీవల జాయిన్ అయినట్టు విశ్వసనీయ సమాచారం. సదరు కార్యకర్త మొదటి భార్యకు ఇచ్చిన 'డబుల్' ఇంటి ప్రొసీడింగ్ కాపీలో తన భర్త అలియాస్ సదరు కార్యకర్త బతికుండగానే చనిపోయినట్టుగా పేర్కొన్నట్టుగా తెలుస్తోంది. ఇక రెండో భార్యకు సంబంధించిన పేరులో బతికున్నట్టుగా సదరు వ్యక్తి పేరును లిస్ట్‌లో యాడ్ చేసుకోవడంతో పాటు తన కుమారుడు, కోడలి పేర్లను సైతం జంటగా జాబితాలో చేర్చినట్టు సమాచారం.

**- అర్హులకు ఇండ్లు ఇచ్చేలా నాయిని కృషి**

నాటి బీఆర్ఎస్ హాయాంలో చోటు చేసుకున్న అవకతవకలను వెలికి తీయడంతో పాటు అర్హులకే ఇండ్లు మంజూరు చేయాలని ప్రస్తుత ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతో ఆఫీసర్లు సూక్ష్మ తనిఖీలు, సర్వేలు చేస్తున్నారు. ప్రజాపాలనతో స్వీకరించిన దరఖాస్తుల నుంచి మొదలుకొని.. కులగణన, ఇందిరమ్మ ఇండ్ల సర్వేతో పాటు మే నెలలో పోలీస్, ఇంటెలిజెన్స్ విభాగం, ఆర్ఐ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు గుడిసె గుడిసె సర్వే చేపట్టారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ వాళ్లు ఎన్ని కుట్రలు చేసినా అర్హులకు ఇండ్లు ఇవ్వాలనే లక్ష్యంతో అధికార పార్టీ నేతలు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ లీడర్లు పేర్కొంటున్నారు

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వేద న్యూస్, ముస్తాబాద్ :**

ముస్తాబాద్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్,ప్రైమరీ స్కూల్, అంగన్వాడి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు,మధ్యాహ్న భోజనం వండే వంట గదులు, స్టోర్ రూమ్ లను స్వయంగా తిరిగి పరిశీలించారు.ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థుల హాజరు వివరాలు స్వయంగా పరిశీలించి అటెండెన్స్ తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ పాఠశాలలో ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని తద్వారా అన్ అకాడమీ క్లాసులు ప్రారంభించడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న బెంచీ లను ఇతర పాఠశాలలకు,నిరుపయోగంగా ఉంచిన కుట్టు మిషన్ లను కలెక్టరేట్ కు తరలించాలని ఆదేశించారు.పాఠశాల ఆవరణలో గల ప్లే గ్రౌండ్ కు సిమెంట్ ఫ్లోరింగ్ చేయించాలని, విద్యార్థులు భోజనం చేయడానికి డైనింగ్ రూమ్ లో బెంచీలు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తే అవసరమైన నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. స్కూల్ డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మత్తు చేయించాలని పేర్కొన్నారు.



ప్రైమరీ పాఠశాలలో అంగన్వాడీ సెంటర్లలో గోడలకు వైట్ వాష్ చేయాలని కలెక్టర్ పంచాయతి సెక్రటరీని అదేవిదంగా అంగన్వాడి సెంటర్లో లైటింగ్ సరిగా లేనందున వెంటనే ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో గడ్డి మొక్కలు పిచ్చి మొక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయాలని , అదే విధంగా మధ్యాహ్న భోజన పథకంలో భోజనం కట్టెలపై కాకుండా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశామని కావున వెంటనే గ్యాస్ స్టవ్ లను ఏర్పాటు చేసుకొని బిల్లులు కలెక్టరేట్ సమర్పించాలని హెడ్ మాస్టర్ కు తెలియజేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో ఘనంగా

# పోచమ్మ తల్లి బోనాలు



**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42 వ డివిజన్ రంగశాయిపేటలో బుధవారం శాలివాహన (కుమ్మరి), వడ్రంగి మరియు కమ్మరి కులస్తులు పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి శాలివాహన మహిళ పూజారులు శ్రావణ మాసంలో ఊరిలో ఇంటింటికి తిరిగి భక్తులు సమర్పించిన బియ్యము, నూనె, చక్కెర, చింత పండు వంటి పదార్థాలతో భక్తి శ్రద్ధలతో నైవేద్యం(సల్లు పారం) తయారుచేసి పోచమ్మ కు సమర్పించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. మధ్యాహ్నం శాలివాహనులు డప్పు చప్పుళ్లతో డీజే పాటలతో బోనాలు నెత్తిన పెట్టుకొని, యాట పోతులతో నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించారు. ఇట్టి బోనాల ఉత్సవానికి స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ హాజరై అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులు పోచమ్మ గుడి నూతన భవనం నిర్మాణం కొరకు సహకరించాలని కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ పోచమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలివాహన (కుమ్మర), వడ్రంగి మరియు కమ్మరి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో

# ఆరోగ్య పరీక్షా శిబిరం



**వేద న్యూస్, ఇల్లంతకుంట :**

ఇల్లంతకుంట,మండల కేంద్రంలోప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం ( ఆర్ బి ఎస్ కె) లో భాగంగా ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డా. గౌస్ బాషా, డా. ప్రమోద పాల్గొని విద్యార్థులు, అధ్యాపకుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.ఈ శిబిరంలో మొత్తం 158 మంది విద్యార్థులు వైద్య పరీక్షలు చేయించుకోగా, వారికి రక్తపోటు,బరువు,హిమోగ్లోబిన్, కంటి చూపు తదితర ప్రాథమిక ఆరోగ్య సమాచారం అందించారు. ఆరోగ్య సమస్యలను గుర్తించి సమయానుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచించారు.అలాగే, విద్యార్థులకు ఆహారపు అలవాట్లు, వ్యాయామ ప్రాముఖ్యత, రోజువారి జీవనశైలిలోఅనుసరించాల్సిన నియమాలు వంటి విషయాలపై అవగాహన కలిగించారు. పరీక్షల అనంతరం వారు వ్యక్తిగతంగా పలు ఆరోగ్య సూచనలూ అందించారు.కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం పర్యవేక్షణలో శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. అధ్యాపకులు నయీమోద్దీన్, సతీష్ రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మణ్ తదితరులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు.



## లచ్చయ్య అంతక్రియలలో పాల్గొని

# పాడే మోసిన ఎమ్మెల్యే

**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అతికం లచ్చయ్య గౌడ్, ఇటీవల అనారోగ్యానికి గురై పరమాపదించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, అంతక్రియలకు హాజరై పాడే మోసారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సనూభూతి తెలిపారు.అలాగే బోయినిపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది కొత్తకొండ మల్లేశం,అనారోగ్యా నికి గురై చనిపోయారని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండయ్య, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు, మాజీ సర్పంచ్ చిందం రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, కొండగట్టు మాజీ డైరెక్టర్ ముగ్దం కవిత-రవి, బీసీ, ఎస్, సి సెల్ అధ్యక్షులు గురిజాల కోటి, కన్నం సాగర్,యువజన అధ్యక్షులు భూం రెడ్డి,మాజీ సర్పంచ్, నాగుల శ్రీనివాస్, పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మల్లేశం మృతి



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండల కేంద్రనికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది కొత్తకొండ మల్లేశం, అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొని చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆయన భౌతిక కాయనికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారల కోసం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అనంతరం జిల్లా కలెక్టర్, తో ఫోన్ లో మాట్లాడి ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# తిరుపతమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న చైర్మన్



**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

కృష్ణాజిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుపతమ్మ దేవాలయాన్ని బుధవారం ఉదయం సల్కునూరు సహకార సంఘం చైర్మన్ గడ్డం స్వూర్ధర్ రెడ్డి సందర్శించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వేద న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా పడి రైతుల ముఖంలో సంతోషం నిండాలని కోరుకున్నట్లు తెలిపారు. అంతకుముందు ఉరుతలు ఊగుతూ పరవళ్ళు తొక్కుతున్న కృష్ణానదిని పరిశీలించారు. ఆయన వెంట ఆమనగల్ మాజీ సర్పంచ్ పేరాల కృపాకర్ రావు, చొక్కా రావు, ఇరుగు వెంకటయ్య, పళ్ళ బిక్షం ఉన్నారు.

# బోర్ ప్రారంభించిన బీజేపీ నాయకులు

**వేద న్యూస్, గంగాధర :**



గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో పోచమ్మ ఆలయం ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కొరకు మండల బిజెపి నాయకులు నూతన బోర్ కు మోటారు బిగించి బుధవారం బోర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్,చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్,శ్రీపతి చ%శీ%ద్రశేఖర్,కోడిత్యాల సురేష్,దాసరి ఆంజనేయులు,కత్తి లక్ష్మణ్,తిరుపతి,శ్రీనివాస్,చిందాం ఆంజనేయులు,దాది మోహన్,రామస్వామి,రాజశేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జేబు దొంగల ముఠా అరెస్ట్



**వేద న్యూస్, శాయంపేట:**

ఇటీవల పొలిటికల్ ప్రోగ్రాంలో జరిగిన దొంగతనం విషయంలో భాగంగా జేబు దొంగల ముఠాను అరెస్టు చేశారు.శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం తన సిబ్బందితో కొత్తగట్టు సింగారం వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా ఉండి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని వెంబడించి పట్టుకొని విచారిం చారు. ఇటీవల జరిగిన కేటీఆర్ ప్రోగ్రాం లో జేబు దొంగతనాలు చేసినమని చెప్పగా వారి వివరాలు అడుగగా కాసుకుర్తి శివ అలియాస్ సాయి వర్ధన్ ,బుస్స కుమార్ , బండి కుమార్ గా గుర్తించారు.వారి వద్ద దొంగతనం చేసిన డబ్బులు మొత్తం 35050 రూపాయలు. ఇంతకముందు కూడా వీరిపై ఇలాంటి నేర చరిత్ర ఉన్నందున పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి డబ్బులను ,రెండు బైక్ లను సీజ్ చేసి వెంటనే ముగ్గురిని అరెస్ట్ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా శాయంపేట ఎస్సై మాట్లాడుతూ రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తంతో ఉండాలని వారు అన్నారు.

# డెంగ్యూ జ్వర నివారణపై అవగాహన



**వేద న్యూస్, కోనరావుపేట :**

కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఒడ్డెర కాలనీలో డెంగ్యూ వంటి డ్రైడే ఫీవర్లను నియంత్రించేందుకు ప్రత్యేక వైద్య సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులను ఇంటింటికి వెళ్లి పరిశీలించిన వైద్య బృందం పలు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసింది. జ్వరాలకు దోహదపడే దోమల ఉత్పత్తిని నియంత్రించేందుకు ప్రజలకు పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం, ఇంటి పరిసరాల పరిశుభ్రత పాటించడం, దోమల నుంచి రక్షణకు దోమ తెరలు వాడటం వంటి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. వేణుమాధవ్, డా. చిరంజీవి, ఎంఎల్‌హెచ్‌పీ సూపర్‌వైజర్ రషీద్, సువర్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలు అందరూ సహకరించాలని, జ్వరాల నివారణలో భాగస్వాములవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం



**వేద న్యూస్, కోనరావుపేట :**

కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దుంపెట నాగరాజు - రమ దంపతుల కుమార్తె దక్షిత మధ్యప్రదేశ్ లోని కత్ని లో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాల లో 7 వ తరగతి చదువుతుంది. 7 వ తరగతి కోసం 2 లక్షల 50 వేలకు పైగా ఫీజు చెల్లించాల్సి ఉండగా, తమది పేద కుటుంబం అని, తమ కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను విద్యార్థిని తల్లిదండ్రులు వేడుకున్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దక్షిత చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల చెక్కును సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఛాంబర్ లో విద్యార్థిని తండ్రి నాగరాజు కు అందజేశారు. ఉన్నత చదువులు చదివేందుకు దక్షిత కు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు దక్షిత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కొత్త పద్ధతిలో ఆసరా ఫించన్ల పంపిణీ



**వేద న్యూస్,**

ఆసరా పింఛన్ల పంపిణీలో భాగంగా ముఖ గుర్తింపు ప్రక్రియ ద్వారా చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం వేలిముద్రల ద్వారా పింఛన్ల అందజేస్తున్న క్రమంలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని భావించి ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు పైలట్ ప్రాజెక్టు కింద ములుగు జిల్లాలో పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా మంగళవారం (జులై 29) నుంచి వివిధ గ్రామాల్లో ముఖ గుర్తింపు ద్వారా పంపిణీకి కార్యాచరణను ప్రారంభించింది. పింఛన్ల పంపిణీలో ఆటంకాలు : ముఖ గుర్తింపు ద్వారా పింఛన్లు అందజేసే క్రమంలో కూడా కొన్ని ఆటంకాలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం కేవలం నెట్ సౌకర్యం కలిగిన ఒక సిమ్‌ను మాత్రమే సమకూర్చింది. వారికి సంబంధిత స్మార్ట్ ఫోన్లను సమకూర్చకపోవడంతో తీవ్ర అవస్థలు తప్పడం లేదు. పింఛన్లు తీసుకునే వారి ముఖంపై సరైన వెలుతురు లేకున్నా, వెనక మరొకరు ఉంటే కూడా గుర్తింపులో ఇబ్బంది కలుగుతోంది. దీంతో కొన్ని సందర్భాల్లో మళ్లీ మొదటికే మోసం అన్నట్లుగా వేలిముద్రలకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.

కొత్త వేలిముద్రల యంత్రాలు : గతంలో వాడిన వేలిముద్రల మెషిన్లు కాకుండా ప్రభుత్వం కొత్త వేలిముద్రల యంత్రాన్ని సమకూర్చడంతో దాన్ని సైతం మొబైల్ ఫోన్‌కు అనుసంధానం చేస్తేనే అది పని చేస్తోంది తప్ప లేదంటే అది మొరాయిస్తోంది. తపాలా కార్యాలయాల్లో పని చేస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌లు వారి సొంత ఫోన్లను వీటి కోసం వాడుతున్నారు.

డాక్ సేవక్‌లకు ప్రత్యేకంగా ట్రైనింగ్ : ఈ క్రమంలో తపాలా సిబ్బందికి ఏదైనా ఫోన్ రావడం, ఛార్జింగ్ అయిపోవడం వంటివి ఎదురైతే లబ్ధిదారులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఫేస్ రికగ్నిషన్ కోసం కొన్ని జిల్లాలో మూడు రోజుల క్రితం తపాలా శాఖలో పనిచేస్తున్న డాక్ సేవక్‌లకు ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇచ్చారు. పింఛన్లు ఇచ్చే క్రమంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు, సాంకేతిక ఇబ్బందులను ఎలా అధిగమించాలనే తదితర అంశాలపై అవగాహనను పొందారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఫేస్? రికగ్నిషన్? ద్వారా మొదటి రోజు 7,552 మంది లబ్ధిదారులకు పింఛన్లను విజవంతంగా పంపిణీ చేశారు. సుమారు రూ కోటి 93 లక్షల నగదు లబ్దిదారులకు అందింది. ఇందులో వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, గీత కార్మికులు దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితరులు ఉన్నారు. జిల్లాలో మొత్తం 30,158 మంది అర్హులకు పింఛన్ అందుతుండాగా వారికి ప్రతి నెల రూ.8 కోట్ల 11 లక్షల నగదు పంపిణీ చేస్తున్నారు. ఇంకా 22,606 మందికి రూ.6 కోట్ల 18 లక్షల మేర పింఛను డబ్బులను అందజేయాల్సి ఉంది. మూడు నెలలు తీసుకోకుంటే : వరుసగా మూడు నెలలు పింఛను తీసుకోని వ్యక్తులను వలస వెళ్లినట్లుగా గుర్తించి వారి పింఛన్‌ను రద్దు చేస్తారు. అందులో వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, బీడీ కార్మికులు, ఫైలేరియా, హెచ్‌ఐవీ, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కిడ్నీ వ్యాధి బాధితులున్నారు. సాధారణ పింఛను నెలకు రూ. 2,016, ఉండగా దివ్యాంగులకు మాత్రం రూ.4,016 ఇస్తున్నారు.



# తెలుగు భాషా అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు పాటు పడాలి



**వేద న్యూస్,శాయంపేట:**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దకొడపాక యందు ప్రాథమికోన్నత స్థాయి తెలుగు కాంప్లెక్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పరకాల,నడికుడ, శాయంపేట మండలంలో పనిచేస్తున్న తెలుగు భాష ఉపాధ్యాయులు హాజరైనారు.ఇట్టి సమావేశానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సారయ్య నాయక్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు పాటుపడాలని అలాగే విద్యార్థి అక్షర దోషాలు లేకుండా తెలుగులో స్వీయ రచన చేసే స్థాయికి ఎదగాలని, అలాగే ప్రతి ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉంటూ బోధనలో సాంకేతిక పరిజ్ఞానం జోడిస్తూ విద్యార్థికి చేరువ కావాలి అని వారు తెలిపారు. ఈ సమావేశంలో విద్యార్థుల బేస్ లైన్ స్థాయి గురించి, పాఠ్య బోధన పద్ధతుల గురించి, మాదిరి పాఠ్య ప్రణాళిక గురించి, బోధనలో సాంకేతిక వినియోగం గురించి, ఉపాధ్యాయుల తమ తరగతి గది అత్యుత్తమ ప్రదర్శన గురించి చర్చించారు. ఈ సమావేశంలో 25 మందికి పైగా వివిధ మండలాల తెలుగు బోధించే ఉపాధ్యాయులు ,రిసోర్స్ పర్సన్ లు రాజు, మాధవి , పరిశీలకులు డిఆర్పి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## సబ్ సెంటర్ల నిర్మాణ పనులు
# వేగంగా పూర్తి చేయాలి

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**



సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సిరిసిల్ల జిల్లాలో మంజూరైన 16 పి.హెచ్.సి సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.సిరిసిల్ల జిల్లాలో మంజూరైన 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలలో 3 పి.హెచ్.సి లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని,మరో పి.హెచ్.సి ప్రారంభానికి సిద్ధంగా ఉందని, గంభీర్ రావు పేట రూఫ్ దశలో ఉందని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,సిరిసిల్ల జిల్లాకు మంజూరైన 16 సబ్ సెంటర్ల మంజూరు కాగా 5 సబ్ సెంటర్ల నిర్మాణానికి స్థల సమస్యలు ఉన్నాయని తెలుసుకున్న కలెక్టర్ సంబంధిత మండల తహసిల్దార్ లతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి భూ సమస్యలను పరిష్కరించారు. పి.సెచ్.సి సబ్ సెంటర్ నిర్మాణ పనులు అదేవిధంగా గంభీరావుపేట్ పిహెచ్సి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పి.హెచ్.సి, సబ్ సెంటర్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు అందుబాటులో పెట్టిందని, పనులు ఆలస్యం కాకుండా ప్రత్యేక చోరువతో పని చేయాలని అన్నారు. అగ్రహారం, తిప్పపూర్ బస్టాండ్ ప్రాంతంలో కొత్త సబ్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈపిఆర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్



## వైభవంగా నీలకంఠ స్వామి పునః ప్రాణప్రతిష్ఠ



**వేద న్యూస్,రామడుగు:**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుడివెలుగుల పల్లి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ నీలకంఠ స్వామి పున:ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సామాజికవేత్త టీ ఎల్ యువసేన అధినేత తుడి లచ్చన్న హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు ప్రత్యేక పూజలు జరిపి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, టీ ల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# బాబోయ్ కల్తీ..!

కనీసంగా శుచి, శుభ్రత ఉండటం లేదని, ఏదైనా సందర్భంలో తాము తప్పక అక్కడ ఆహారం తీసుకుంటే.. అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్టేనని భావించాలని పలువురు చెబుతున్నారు. కాగా, ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ అధికారులు తమ బాధ్యతను కనీసంగా నిర్వర్తించరా? అనే ప్రశ్నలను లేవనెత్తుతున్నారు. రెగ్యులర్‌గా తనిఖీలు నిర్వహించడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తూ.. ముందుకు సాగితేనే ప్రజారోగ్యంపైన ప్రభుత్వానికి పట్టింపు ఉన్నట్టు భావిస్తామని, లేదంటే ప్రజా ప్రభుత్వంలోనూ ప్రజలకు సంబంధించిన విషయాలపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్టు భావించాల్సి ఉంటుందని ప్రజలు పేర్కొంటున్నారు. అయితే, కొందరు హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు అధికారులను పై స్థాయిలో మేనేజ్ చేస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి.

– ఆయా చోట్ల 'ఫుడ్' కాదు 'పాయిజన్'!

ముఖ్యంగా వరంగల్ నగరంలోని రోడ్డు పక్కన హోటళ్లు కొన్నింట్లలో కనీసం వంట గదులైన శుభ్రంగా ఉండటం లేదు. అపరిశుభ్ర వాతావరణంలో చేసిన ఆహార పదార్థాలను ప్రజలకు నిర్వాహకులు కొందరు అంటగడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఆయా సందర్భాల్లో ఆయా హోటళ్లలోనే తింటున్నారు. అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. మద్యం దుకాణల సమీపంలోని చికెన్ కబాబ్ సెంటర్లు ఎక్కువసార్లు మరిగించిన నూనెల్లో చేసిన పదార్థాలను అందజేస్తున్నాయి. మందుబాబులు వాటిని తినడం కారణంగా అతితక్కువ కాలంలోనే అనారోగ్యం బారిన పడుతున్నారు. మద్యం కంటే కూడా కల్తీ



దెబ్బతీస్తున్నాయని విషయాన్ని ప్రజలు గమనించలేకపోతున్నారు. ఆయా సెంటర్లలో ఒక్కసారి పొయ్యి పెట్టిన నూనె సాయంత్రం వరకు కాగుతూనే ఉంటున్నది. ఫలితంగా ఆ ఆహారాన్ని తీసుకునేవారు ఫుడ్ పాయిజన్ తో పాటు వివిధ రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఒక్కసారి వాడిన నూనెను వెంటనే మళ్లీ వినియోగించడం వల్ల అది ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని, క్రమంగా అది స్థూలకాయం, మధుమేహం, క్యాన్సర్‌తో సహా చాలా వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని వైద్యులు చెప్తున్నారు. ఫుడ్ సేఫ్టీ పైన ఉన్నతాధికారులు దృష్టి సారించాలని నగరవాసులు కోరుతున్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

కేంద్రంలోని బిజెపి కూటమి మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్ )రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి రైతాంగానికి పిలుపునిచ్చారు.బుధవారం ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం నర్సంపేట న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు జక్కుల తిరుపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ గతంలో మోడీ ప్రభుత్వం చేసిన వ్యవసాయ నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ రైతాంగం పోరాడిన ఫలితంగా రద్దు చేసిందని మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ తిరిగి అవే నల్ల చట్టాలను నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ చట్టం ద్వారా ప్రవేశపెట్టబోతున్నాడని ఆయన అన్నారు. ఈ చట్టం కార్యరూపం దాలిస్తే మళ్లీ దేశ రైతాంగ పరిస్థితి అధోగతి పాలవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .మోడీ ప్రభుత్వ ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 13న జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారని తెలిపారు.జిల్లాలో రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం అందించడం లేదని ఒక ఎకరానికి ఐదు బస్తాల అవసరం ఉండగా ఒక బస్తా మాత్రమే ఇస్తున్నారని దీనివల్ల రైతులు పంట నష్టపోయే ప్రమాదం ఉందని వెంటనే తగిన యూరియా ఇవ్వాలని తీర్మానంలో పేర్కొన్నారు నానో యూరియా తదితర అవసరం లేని మందులు రైతులకు అంట కడుతున్న వారిపై



చర్య తీసుకోవాలని అధికారులను, డిమాండ్ చేశారు. కొంతమంది ఫర్టిలైజర్ షాపు యజమానులు ఇప్పటికీ యూరియాను బ్లాక్ చేస్తున్నారని అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు మందుల కంపెనీలు తయారు చేసే పురుగుమందుల అమ్మకం పేరుతో గ్రామాల్లో ఏజెంట్లు తిరుగుతూ నకిలీ పురుగుమందులను అమ్ముతున్నారని ఫర్టిలైజర్ షాప్ లలో కూడా అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను వారు డిమాండ్ చేశారు. జిల్లాలోని మైదాన ఫారెస్ట్ ప్రాంతాల్లో రైతులు సబ్సిడీ ద్వారా ఆయిల్ ఫామ్ జామ జామాయిల్ పండ్ల తోటలు పెంచడానికి వారికి రావలసిన సబ్సిడీలు, వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు భోగి సారంగపాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మెడ సాంబయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలయ్య, అబ్బుర బోయిన ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# పరామర్శ

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు టైగర్ అలీ నవాబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అలీ నవాబ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కేంద్రం లోని ఆలీ నవాబ్ నివాసంలో జేఏసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, మున్నూరుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్,ఐజెయు జిల్లా ఉపాధ్యక్షుడు అల్లే రాము, పోలీస్ నజర్ సిఇఓ షేక్ రహీం, పాత్రికేయులు వనతడుపుల నాగరాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్ లతో కలిసి పరామర్శించిన పేట భాస్కర్ ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**

మట్టి రవాణకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా టిప్పర్ లో అక్రమంగా మట్టిని నింపుకొని మాచారెడ్డి నుండి బొప్పాపూర్ గ్రామం వైపుకు వస్తున్న టిప్పర్ ను ఎల్లారెడ్డిపేట పోలీసులు బుధవారం పట్టుకున్నారు. టిప్పర్ డ్రైవర్ ని విచారించగా మాచారెడ్డి మండలం భవానిపేటకు చెందిన కరెయ్యగారి శ్రీనివాస్ అని తెలిపోయినట్లు ,మట్టి టిప్పర్ ను, డ్రైవర్ శ్రీనివాస్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ ఎస్ఐ కె.రాహుల్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలించే వారెవరైనా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాహుల్ రెడ్డి హెచ్చరించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన కార్పొరేటర్

**వేద న్యూస్, కాజీపేట :**




హనుమకొండ జిల్లా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం జి డబ్ల్యూఎంసి 63వ డివిజన్లోని తిలక్ నగర్ లో సైడ్ డ్రైన్ పనులను 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 63వ డివిజన్లో ఉన్న అన్ని వీధులలో సిసి రోడ్లు, మంచినీటి పైప్ కనెక్షన్లు కాజీపేట పోలీస్ స్టేషన్ నుండి సోమిడి గ్రామం వరకు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకి రెండు కోట్లు మంజూరు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామనారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పోగుల రాకేష్, ఇంద్రక్క, రవీందర్, దాస్, అక్షయ్, ఆసిఫ్, వర్క్ ఇన్స్పెక్టర్ గోపి, తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేక రైతు మృతి

మహబూబ్ నగర్ : ప్రభుత్వ అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేక ఓ రైతు మృతి చెందిన సంఘటన పాలమూరు జిల్లాలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు.. మూసాపేట్ మండలం నిజాలాపూర్‌కు చెందిన రైతు భోజయ్య తన వ్యవసాయ పొలంలో పనిచేసుకుంటూ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను మూసాపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించిందని పరీక్షించిన డాక్టర్లు 108 అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. భోజయ్య ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా అంబులెన్స్ లో ఆక్సిజన్ పెట్టాలని వైద్యులు సూచించి పంపించారు. అంబులెన్స్ లో ఆక్సిజన్ లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అంబులెన్స్ సిబ్బందిని అడిగిన వారు సరైన సమాధానం ఇవ్వలేకపోయారు. అంబులెన్స్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి చేరుకోగానే భోజయ్య మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో వాడే అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ లేకపోవడంతోనే తమ తండ్రి చనిపోయాడని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నిత్య అన్నదాన కార్యక్రమం పెంపు



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

భద్రకాళి దేవస్థానంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి నిత్య అన్నదాన కార్యక్రమం ప్రస్తుత 100 మంది నుంచి 300 మందికి సమకూర్చాలని అలాగే శుక్ర ఆదివారాల్లో సుమారు 500 మందికి సమకూర్చాలని కొత్త పాలక మండలి తీర్మానం చేశారు. ఈ విషయాన్ని మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన ట్రస్ట్ బోర్డు సభ్యులు తక్షణమే స్పందించిన మంత్రి, ఎమ్మెల్యే సంబంధిత దేవదాయ శాఖ కమిషనర్ తో మాట్లాడి భక్తులకు అన్నదానం సుమారు 300 మందికి శుక్ర, ఆదివారాల్లో 500 మందికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ విజయ్ కుమార్, చైర్మన్ బండారు శివ సుబ్రహ్మణ్యం, డైరెక్టర గాదే శ్రవణ్ రెడ్డి, తోనుపునూరి వీరన్న, మోత్కూరి మయూరి, రాము, ఓరుగంటి పూర్ణ, జారతి వెంకటేశ్వర్లు, గాండ్ల స్రవంతి,నార్ల సుగుణ ,అనంతుల శ్రీనివాస్, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు తొగరు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073